క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న నాయకులు

ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా, Sri Sanju Rajesh Enagandalawar S/o Rajesh Age: 34 years, occ: Business H.No. 3-5, Peddabonkur vill, Mandal & Dist Peddapalli, All that part and parcel of open plot no.1, in Sy.No. 32/B/B/1 & 32/C/2/1, which an extent of 305.00 sq.yards, eq. to 255.01 Sq.Meters, Bounded by, లో కల ఈ హద్దులు.

తూర్పు : 30feet wide Road
పడమర : open Land of Kumara Swamy
ఉత్తరం : 40 Feet wide Road
దక్షిణం : open plot No. 2 of Vendor

కల దానిని యజమాని అయి ఉండి సంపూర్ణ స్వాధీనములో ఉండి నాక్లయింట్ శ్రీరామ్ ఫైనాన్స్ బ్రాంచ్ పెద్దపల్లి వారి వద్ద తనఖా పెట్టుచున్నారు. కావున ఎవరికైనా ఎలాంటి హక్కులు కానీ ఆక్షేపణలు కానీ ఉన్నయెడల ఈ ప్రకటన వెలువడిన (7) రోజుల లోపల ఈ క్రింది చిరునామాకు తెలియజేయగలరు.

ఇట్లు: Sd/- పిన్నింటి అశోక్, అడ్వకేట్,
ఇ.నెం.3-7-852/1.వానిలాలపల్లి,కరీంనగర్ సెల్: 9849331558

ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా, BATHINI GATTUMALLU, S/o. RAJAIAH, Age: 35, Occpation: Business, H.No. 11-1, DHARMARAM, Dist: PEDDAPALLI Part of open plots lying near H.No. 3-159/2 NORTH SIDE Part OF Plot No: 54 AREA is 138.89 Sq.yards and South side Part of Plot No. 55 AREA is 58.33 Sq.yards, in Total 197.22 Sq.yards 164.87 Sq.Meters As per layout proceedings E.P.C.No. 1980/1518 2023/W, dt: 03-04-2023 TLP No. 82/2023/W of the Director of Town & country planning, Telangana Government the said approval residential layout situated in Sy.No. 235/P of Bommareddypally Revenue village, DHARMARAM G.P, And Mandal, Peddapalli District to an extent Ac. 6.225 cents or 30129.00 Sq.yds, లో కల ఈ హద్దులు.

తూర్పు : 33 Feet wide Road
పడమర : Open Plot No. 49
ఉత్తరం : Remaining part of open plot no. 55
దక్షిణం : Remaining part of open plot no. 54 (H.N. 3-159/2)

కల దానిని యజమాని అయి ఉండి సంపూర్ణ స్వాధీనములో ఉండి నాక్లయింట్ శ్రీరామ్ ఫైనాన్స్ బ్రాంచ్ పెద్దపల్లి వారి వద్ద తనఖా పెట్టుచున్నారు. కావున ఎవరికైనా ఎలాంటి హక్కులు కానీ ఆక్షేపణలు కానీ ఉన్నయెడల ఈ ప్రకటన వెలువడిన (7) రోజుల లోపల ఈ క్రింది చిరునామాకు తెలియజేయగలరు.

ఇట్లు: Sd/- పిన్నింటి అశోక్, అడ్వకేట్,
ఇ.నెం.3-7-852/1.వానిలాలపల్లి,కరీంనగర్ సెల్: 9849331558

నమస్తే తెలంగాణ CLASSIFIED

WANTED

jobs Apply Now!

★త్రివేణి హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. Ph: 9160900024 / 9640400073.
NT-311806-All

★ఇంటర్, డిగ్రీ చదివి ఖాళీగా ఉన్న వారికి కంప్యూటర్ & ఇంగ్లీష్ కోర్సులు నేర్పి, కార్పొరేట్ సంస్థలలో ఉద్యోగ అవకాశాలు చూపించబడును. 7997997364/5.
NT-327958-All

కోర్టు కేసులు

★మీరు మీ కోర్టు కేసులతో బాధ పడుతున్నారా? NOC ఇబ్బందులు ఉన్నాయా? ఎంత క్లిష్టమైన కేసులైనా తక్కువ Feesతో నమ్మకమైన లాయర్‌తో Solve చేస్తాం. GLS, L.B.నగర్, Hyd. 7893011777.
NT-311861-All

CHANGE OF NAME

★I, DUSA RANJITA PRABHAKAR, R/o. 3-93/2/A/1, Road No. 8, Revenue Colony, Theegalaguttapally, Karimnagar, TS. Changed My Name as ANMANDLA RAMYASREE, W/o. Munendar Prasad.
NT-319479

★I, TIKKALA NAGARAJU, S/o. Tikkala Limbaiah, R/o. 1-116, Marrimadla, Rajanna Sircilla, TS. have Changed My Name as THIKKALA NAGARAJU, S/o. Thikkala Limbaiah.
NT-319479

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 91827 77571
91827 77194

క్రీడలతో మానసికోల్లాసం

సుల్తానాబాద్‌రూరల్, మార్చి 9: క్రీడలతో మానసికోల్లాసం కలుగుతుందని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు నల్ల మనోహర్‌రెడ్డి అన్నారు. కీర్తి రాములు స్మారకర్థం గర్రెపల్లి హైస్కూల్ క్రీడా మైదానంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థాయి వాలీబాల్ టోర్నమెంట్‌ను జాతీయ స్థాయి క్రీడాకారుడు కన్న రమేశ్ గౌడ్ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు నల్ల మనోహర్‌రెడ్డి పోటీలను ప్రారంభించారు. మొదటి రోజు 27 జట్లు పాల్గొన్నాయి. క్రీడాకారులకు రెండు రోజుల పాటు ఉచిత వసతి, భోజన సదుపాయం ఏర్పాటు చేసినట్లు టోర్నీ ఆర్గనైజర్ రమేశ్ తెలిపారు. కార్యక్రమంలో ఎంపీటీసీ పులి అనూష, సర్పంచ్‌ల ఫోరం మాజీ మండల అధ్యక్షుడు పడాల అజయ్‌గౌడ్, నాయకులు, జెట్టి తిరుపతి, రామకృష్ణ, సంకరి రాజు, లక్ష్మణ్, వెంకటేశ్వర్, ప్రవీణ్ క్రీడాకారులు, తదితరులు ఉన్నారు.

జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యుడిగా రాంచందర్

జ్యోతినగర్, మార్చి 9: జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యునిగా రామగుండం ఎన్టీపీసీ ఉద్యోగి వడ్డెపల్లి రాంచందర్ నియమితులయ్యారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోదంతో కేంద్ర ప్రభుత్వ అదనపు కార్యదర్శి కార్యదర్శి సురేందర్ సింగ్ శనివారం నియామకపు ఉత్తర్వులు జారీ చేశారు. గోదావరిఖనికి చెందిన వడ్డెపల్లి రాంచందర్ 1986 నుంచి భారతీయ జనతా పార్టీలో కొనసాగుతున్నారు. బీజేపీతో పాటు అనుబంధ విభాగాల్లో బాధ్యతలు నిర్వర్తించారు. ఎన్టీపీసీ భారతీయ మజ్దూర్ సంఘ్ (బీఎంఎస్) వర్కింగ్ ప్రెసిడెంట్‌గా కొనసాగుతున్నారు. ఎస్సీ కమిషన్ సభ్యుడిగా నియమాకం కావడంతో ఆయనను ఎన్టీపీసీ ఉద్యోగులు అభినందించారు.

హుండీల లెక్కింపు

జూలపల్లి, మార్చి 9 :మండల కేంద్రంలోని శ్రీ రాజరాజేశ్వరస్వామి ఆలయంలోని హుండీలను శనివారం లెక్కించారు. మహా శివరాత్రి వేడుకల్లో భక్తులు కానుకలు సమర్పించుకున్నారు. ఈ సందర్భంగా రూ. 83,350 ఆదాయం వచ్చినట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఇక్కడ నాయకులు పొట్టాల మల్లేశం, పాటకుల అనిల్, కొప్పుల మహేశ్, బెజ్జంకి రమేశ్, ముమ్మాడి సత్యం, లెక్కల వజ్రారెడ్డి, మేర్గు రమేశ్, బండి స్వామి, తుమ్మ సత్యం, ఆలయ అర్చకులు ఉద్దండ నవీన్‌కుమార్ పాల్గొన్నారు.

నందిమేడారంలో..

ధర్మారం,మార్చి9: మహాశివరాత్రి సందర్భంగా నంది మేడారంలోని శ్రీ అమరేశ్వర స్వామి ఆలయానికి రూ.1,49,067 ఆదాయం సమకూరింది. ఉత్సవాలను ఆలయ కొత్త కమిటీ చైర్మన్ చిప్ప మణిశర్మ ఆధ్వర్యంలో నిర్వహించారు. శనివారం తెల్లవారు జామున కమిటీ ఆధ్వర్యంలో ఆదాయాన్ని లెక్కించారు. దాతల విరాళాలు రూ.1,00,715, లడ్డూ, టికెట్ల ద్వారా రూ.23,142, హుండీ ద్వారా రూ.25,210 సమకూరినట్లు ఆలయ కమిటి చైర్మన్ మణిశర్మ తెలిపారు. ఉత్సవాల నిర్వహణకు రూ. 74,165 ఖర్చు అయి నట్లు వివరించారు. మిగతా డబ్బులు రూ.74,902లను ఆలయ కమిటీ ఖాతాలో జమచేస్తామని తెలిపారు. సంప్రదాయం ప్రకారం శివరాత్రి మరుసటి రోజు కొత్త కమిటీ చైర్మన్ మణిశర్మకు ఆలయ పూర్వ కమిటీ చైర్మన్ లచ్చయ్య బాధ్యతలు అప్పగించారు.

శివాజీ యువసేన ఆధ్వర్యంలో వేడుకలు

కమాన్‌పూర్, మార్చి 9: మండల కేంద్రంలోని అంగడి బజార్ సెంటర్లో ఛత్రపతి శివాజీ యువసేన ఆధ్వర్యంలో నిర్వహించిన మహా శివరాత్రి జాగరణ ఉత్సవాలు ఆకట్టుకున్నాయి. మండల కేంద్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలో నుంచి మాత్రమే గాకుండ గోదావరిఖని, పెద్దపల్లి నుంచి పాఠశాలల విద్యార్థుల నృత్యాలు, గీతాలతో పాటు అర్కెస్ట్రా బృందం ఆలపించిన పాటలు అలరించాయి. ఎస్సై చంద్రశేఖర్, లయన్స్ క్లబ్ అధ్యక్షుడు రామకృష్ణరెడ్డి, లింగ మూర్తి, డాక్టర్ విజయ్‌కుమార్, మాజీ సర్పంచ్ నీలం సరిత, రాజా సాగర్, ఇనగంటి భాస్కరరావు, పిన్‌రెడ్డి కిషన్ రెడ్డి, జంగపల్లి శ్రీనివాస్, సతీశ్, కొమ్ము శ్రీనివాస్, రవి, శేఖర్, శ్యామ్ తదితరులున్నారు.

ఉపాధి అవకాశాల కల్పన దిశగా చర్యలు

కోల్‌సిటీ : ఎంపికైన అభ్యర్థికి నియామకపత్రం అందిస్తున్న ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్ ఠాకూర్

- ఎమ్మెల్యేలు విజయరమణారావు, మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్
- పెద్దపల్లి, గోదావరిఖనిలలో జాబ్ మేళాలు

పెద్దపల్లి/కోల్‌సిటీ, మార్చి9: నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించే దిశగా ప్రజా ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణ అమలు చేస్తుందని పెద్దపల్లి, రామగుండం ఎమ్మెల్యేలు చింతకుంట విజయ రమణారావు, మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ అన్నారు. తెలంగాణ స్టేట్ సొసైటీ ఫర్ ట్రైనింగ్ అండ్ ఎంప్లాయిమెంట్ ప్రమోషన్ (టీఎస్ ఎస్‌టీఈపీ) ఆధ్వర్యంలో శనివారం పెద్దపల్లిలోని నందన గార్డెన్స్, గోదావరిఖని జవహర్‌నగర్‌లో సింగరేణి స్టేడియంలో మెగా జాబ్ మేళాలు నిర్వహించారు. ఈ మేళాలను ఎమ్మెల్యేలు ప్రారంభించి మాట్లాడారు. జిల్లాలోని నిరుద్యోగ యువతీయువకులు ప్రైవేట్ రంగంలో అందుబాటులో ఉన్న ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకునే విధంగా రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి ప్రత్యేక చొరవతో మెగా జాబ్ మేళాలు ప్రతి అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో నిర్వహిస్తున్నామని తెలిపారు. నిరుద్యోగ యువత ఇతర పాంత్రాల్లో పని చేసేందుకు సన్నద్ధం కావాలని, హైదరాబాద్, బెంగళూరు వంటి మెట్రో సిటీలలో ఉపాధి అవకాశాలు అధికంగా లభిస్తాయని జిల్లా ఉపాధి అధికారి వై తిరుపతిరావు తెలిపారు. తెలంగాణ స్టేట్ సొసైటీ ఫర్ ట్రైనింగ్ అండ్ ఎంప్లాయ్‌మెంట్ ప్రమోషన్ ఆధ్వర్యంలో రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి సూచనల మేరకు జిల్లాలో మెగా జాబ్ మేళాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ మేళాలో 65కు పైగా ప్రైవేటు కంపెనీలు పాల్గొనగా, 1538 మంది అభ్యర్థులు టీఎస్ ఎస్‌టీఈపీ పోర్టల్‌లో తమ పేరును రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. 312 మంది అభ్యర్థులు ఎంపికయ్యారు. 718 మంది అభ్యర్థులు షార్ట్ లిస్టులో ఉన్నట్టు వెల్లడించారు. అనంతరం ఎంపికైన అభ్యర్థులకు ఎమ్మెల్యేలు నియామక పత్రాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో డీవైఎస్‌వో ఏ సురేశ్ , రామగుండం కార్పొరేషన్ మేయర్ బంగి అనిల్ కుమార్, ధృవ్ కన్సల్టింగ్ సర్వీసెస్ చైర్మన్ తమ్మెర మనోహన్, డైరెక్టర్ సత్యవాణి, టీఎస్ఎస్‌టీఈపీ మేనేజర్ జగన్నాథం, గోదావరిఖని ఏసీపీ రమేశ్, నాయకులు గోపగాని సారయ్య గౌడ్, ప్రకాశ్‌రావు, అన్నయ్య గౌడ్, పలు ప్రైవేట్ కంపెనీల హెచ్ఆర్‌లు, డైరెక్టర్లు, అధికారులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

గోదావరిఖనిలో ప్రచార లోపం

కాగా, ఈ మెగా జాబ్ మేళా నిర్వహణలో అధికారులు, ప్రజాప్రతినిధుల సమన్వయ లోపం ప్రస్ఫుటంగా కనిపించింది. దాదాపు 65 కంపెనీల హెచ్ఆర్‌లు హాజరైన ఈ మెగా జాబ్ మేళాకు సంబంధించి స్థానిక మీడియాను ఎవరూ పరిగణలోకి తీసుకోలేదు. జాబ్ మేళా నిర్వహిస్తున్నారనే విషయం కూడా స్థానికంగా ఉన్న నిరుద్యోగ యువతకు సమాచారం లేదు. రామగుండం మేయర్, స్థానిక ఎమ్మెల్యే, ఇతర ప్రజాప్రతినిధులు హాజరైన మేళాకు స్పందన కూడా అంతంత మాత్రంగానే కనిపించింది. మేళా నిర్వహణలో ప్రచారాన్ని విస్తృతం చేయడంలో అధికార యంత్రాంగం కూడా విఫలమైనట్లు స్థానిక నిరుద్యోగుల నుంచి విమర్శలు వచ్చాయి. స్టేడియంలో మేళా జరుగుతుందన్న విషయాన్ని అటు నిర్వాహకులు గానీ, ఇటు స్థానిక ప్రజాప్రతినిధులు గానీ స్థానిక పాత్రికేయులకు కూడా సమాచారం ఇవ్వలేదు.

మౌలిక వసతుల కల్పనకు కృషి

ఓదెల : శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే విజయరమణారావు

ఓదెల, మార్చి 9: గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు తన వంతుగా కృషి చేస్తానని ఎమ్మెల్యే విజయరమణారావు తెలిపారు. శనివారం మండలంలోని గోపరపల్లిలో యాదవ సంఘం, రెడ్డి కుల సంఘా ల భవనాల నిర్మాణాలకు, గోపరపల్లి, హరిపురం, కొలనూర్‌లో సీసీ రోడ్ల నిర్మాణాలకు ఎమ్మెల్యే శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. హరిపురం-కనగర్తి రోడ్డు, పాఠశాల ప్రహరీ నిర్మాణాలకు కృషి చేస్తానని హామీ కార్యక్రమాల్లో ఎంపీటీసీ గోపు లావణ్య-నారాయణ రెడ్డి, తహసీల్దార్ యాకన్న, ఎంపీడీవో తిరుపతి, పీఆర్ఏఈ జిన్నా సమ్మిరెడ్డి,ఎంపీవో అబ్దుల్ వాజిద్, స్పెషల్ ఆఫీసర్లు, నాయకులు పాల్గొన్నారు.

సహకార సంఘాన్ని ఆదర్శంగా నిలిపాలి

పొత్కపల్లి వ్యవసాయ సహకార సంఘాన్ని ఆదర్శంగా నిలపాలని ఎమ్మెల్యే విజయరమణారావు కోరారు. ఎమ్మెల్యే సమక్షంలో పీఏసీఎస్ అధ్యక్షుడిగా ఆళ్ల సుమన్‌రెడ్డి, ఉపాధ్యక్షుడిగా తాళ్లపల్లి సదయ్య ప్రమాణ స్వీకారం చేశారు. వారిని ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో సీఈవో గోలి అంజిరెడ్డి, డైరెక్టర్లు మూల ప్రేంసాగర్‌రెడ్డి, దేవేందర్, కవిత, విజయ, సమ్మిరెడ్డి, కుమార స్వామి, పర్శనాయక్, రైతులు, వివిధ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన

కాల్వశ్రీరాంపూర్, మార్చి 9: మండలంలోని కూనారం, మంగపేట, జాఫర్‌ఖాన్‌పేట, వెన్నెంపల్లిలో సీసీ రోడ్ల నిర్మాణ పనులకు ఎమ్మెల్యే విజయరమణారావు శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ నూనేటి సంపత్‌కుమార్, జడ్పీటీసీ వంగల తిరుపతిరెడ్డి, మాజీ ఎంపీపీ గోపగాని సారయ్యగౌడ్, మాజీ జడ్పీటీసీ లంక సదయ్య, ఎంపీటీసీలు, మాజీ సర్పంచ్‌లు పాల్గొన్నారు.

రాములోరికి కల్యాణ తలంబ్రాలు

జ్యోతినగర్, మార్చి 9: భద్రాచలంలోని శ్రీ సీతారాముల కల్యాణానికి తలంబ్రాల కోసం ఎన్టీపీసీ మేడిపల్లిలోని శ్రీ సీతారామ సేవా సమితి సభ్యులు శనివారం వండ్ల గింజలను ఒలిచే కార్యక్రమాన్ని చేపట్టారు. భూపాలపల్లి చెల్పూర్ గ్రామానికి చెందిన రామదాసు తిరుపతి, తిరుపతమ్మ దంపతులు పండించిన వండ్లను పంపించగా వాటిని ఓలిచి తలంబ్రాలు తయారు చేస్తున్నారు. అనంతరం తలంబ్రాలను భద్రాచలం ఆలయ కమిటీ, ఈవోకు అందజేయనున్నట్లు తెలిపారు. సభ్యులు గోలివాడ చంద్రకళ, కంది సుజాత, మడ్డి అంబాకా, గొల్లపల్లి శ్యామల, మేడగోని స్వప్న, గొల్లపల్లి విజయ, తదితరులు ఉన్నారు.

బిల్లులు చెల్లించడం లేదని మాజీ సర్పంచ్ దంపతుల నిరసన

ముత్తారం, మార్చి 9: ఖమ్మంపల్లిలో ఉపాధిహామీ నిధులతో చేసిన అభివృద్ధి పనులకు సంబంధించిన బిల్లులు రూ. 7.38 లక్షలు చెల్లించడం లేదంటూ మాజీ సర్పంచ్ సముద్రాల రమేశ్ అతని భార్య సింగిల్‌విండో డైరెక్టర్ వాణితో కలిసి మండల పరిషత్ కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు. తనకు రావల్సిన బిల్లుల గురించి అధికారుల చుట్టూ ఎన్నిసార్లు తిరిగినా పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయమై ఎంపీడీవోకు ఫోన్ చేయగా స్పందించక పోవడంతో డీఎల్పీవో శంకరయ్యను అడుగగా ఈ విషయం తన దృష్టికి వచ్చిందన్నారు. సమస్యను పరిశీలించి మూడు రోజుల్లో పరిష్కరిస్తానని డీఎల్పీవో హామీ ఇవ్వడంతో నిరసన విరమించాడు.

రిజర్వేషన్లను నిర్వీర్యం చేస్తున్న ఎన్డీఏ ప్రభుత్వం

ధర్మారం,మార్చి 9: కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం దళితుల రిజర్వేషన్లను నిర్వీర్యం చేసేందుకు కుట్ర పన్నుతున్నదని తెలంగాణ మాదిగ మహా దండు సంక్షేమ సంఘం జాతీయ గౌరవ సలహాదారుడు బొల్లి స్వామి ఆరోపించారు. మండల కేంద్రంలో శనివారం సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో కరపత్రాలు విడుదల చేశారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రభుత్వ సంస్థలను ప్రైవేటీకరణ చేసి దళితులకు రిజర్వేషన్ దక్కకుండా కుట్ర చేస్తున్నదని స్వామి ఆరోపించారు. కార్యక్రమంలో సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కుశ్నపల్లి దుర్గయ్య, నాయకులు కల్లెపల్లి మల్లయ్య, శనిగరపు మల్లేశ్, ఎల్తూరి మల్లేశం, చొప్పదండి రాములు, బరిగెల సురేశ్ పాల్గొన్నారు.

అనుక్షణం భద్రతతో పని చేయాలి

రామగిరి, మార్చి 9: గనిలో పని ప్రదేశాల్లో విధులు నిర్వర్తిస్తున్నప్పుడు అనుక్షణం భద్రతతో పని చేయాలని రామగుండం రీజియన్ సేఫ్టీ జీఎం కే రఘుకుమార్ సూచించారు. జీఎం సేఫ్టీగా బాధ్యతలు స్వీకరించిన ఆయన మొదటిసారిగా అడ్రియాల లాంగ్‌వాల్ గనిని శనివారం సందర్శించారు. ఏపీఏ జీఎం వెంకటేశ్వరు, ప్రాజెక్టు అధికారి నాగేశ్వరరావు ఆయనను సన్మానించారు. అనంతరం గనిలో భద్రతపై తీసుకుంటున్న చర్యలను సమీక్షించారు. కార్యక్రమంలో ఇంజనీర్ సీతారామం, సేఫ్టీ అధికారి వెంకటరమణ, ఇంజనీరు రఘురాం, సూపరింటెండెంట్ జనార్ధన్, తిరుపతి, వెంకటేశ్, నారాయణ, అధికారులు ఉన్నారు.

వేలాల జాతరకు తరలిన భక్తులు

మంథని/మంథని రూరల్, మార్చి 9: కోరిన కోరికలు తీర్చే దేవుడిగా భక్తుల్లో చెరగని ముద్ర వేసుకున్న వేలాల మల్లన్న జాతరకు మంథని ప్రాంతం నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు శనివారం తరలివెళ్లారు. మంచిర్యాల జిల్లా జైపూర్ మండలంలోని వేలాలలో జరిగే మల్లన్న జాతరకు మంథని పట్టణంతో పాటు వివిధ గ్రామాల నుంచి భక్తులు ప్రత్యేక వాహనాలు, ఆర్టీసీ బస్సుల్లో తరలి వెళ్లారు. మండలంలోని ఉప్పట్ల శివారులోని గోదావరి తీర ప్రాంతానికి అవతలి వైపే వేలాల గ్రామం ఉండడంతో పెద్దపల్లి, భూపాలపల్లి జిల్లాల్లోని సమీప ప్రాంతాల ప్రజలు మంథని మీదుగా మండలంలోని సిరిపురం బ్యారేజీ రహదారి గుండా ద్విచక్ర వాహనాలు, ఆటోలు, ట్రాలీలు, ట్రాక్టర్లు, బస్సులు, కార్లు, ఎడ్లబండ్లలో తరలి వెళ్లారు.ఏటా మహా శివరాత్రి సందర్భంగా ఒక్క రోజు గుట్టపై, మరో రోజు గుట్ట కింద గ్రామమైన వేలాలో మల్లన్న బోనాల జాతర వైభవంగా సాగుతుంది.

ఇంటర్నల్ పరీక్షలతో అండర్ మేనేజర్లను భర్తీ చేయాలి

యైటింక్లయిన్ కాలనీ, మార్చి 9 : సంస్థలో పని చేస్తున్న ఉద్యోగులకు ఇంటర్నల్ పరీక్షలు నిర్వహించి అండర్ మేనేజర్ ఉద్యోగాలను భర్తీ చేయాలని మైనింగ్ స్టాఫ్ సిబ్బంది సింగరేణి సీఅండ్ ఎండీ ఎన్.బలరాంను కోరారు. ఈ మేరకు శనివారం హైదరాబాద్‌లోని సింగరేణి భవన్‌లో సీఎండీని కలిసి వినతి పత్రం అందజేశారు. యాజమాన్యం మేనేజ్‌మెంట్ ట్రైనీ (మైనింగ్) 139 ఉద్యోగాలను పరీక్షలు నిర్వహించి భర్తీ చేయకుండా అండర్ మేనేజర్(ఇ-2) ఖాళీలను ఇంటర్నల్ పరీక్షలు నిర్వహించి భర్తీ చేయాలన్నారు. కోలిండియా గైడ్ లైన్స్ ప్రకారం ఏ-గ్రేడ్, ఏ1 గ్రేడ్, హెడ్ ఓవర్‌మెన్, సెకండ్ క్లాస్ మేనేజర్ కలిగి ఉన్న వారితో అండర్ మేనేజర్ (ఇ-2) భర్తీ చేయాలని కోరారు. ఐదేళ్లకోసారి అండర్ మేనేజర్ ఉద్యోగాలు భర్తీ చేయడంతో సెకండ్ క్లాస్ మేనేజర్ పాసైన వారికి తీవ్ర అన్యాయం జరుగుతుందని వివరించారు. ఐఈడీ ఖాళీల ప్రకారం ఖాళీలను భర్తీ చేసినట్లయితే అందరికీ న్యాయం జరుగుతుందని తెలిపారు. ఇక్కడ కాసిపేట వెంకటస్వామి, చిప్ప శ్రీనివాస్, సత్యనారాయణ, బుద్ధ శ్రీనివాస్, రాజరత్నం, ఈ. అనిల్, ఎన్. సంపత్, భరత్, రఘుపతి రెడ్డి, అభిలాష్, రాజ్‌కుమార్, రామస్వామి తదితరులు ఉన్నారు.

అథ్లెటిక్స్‌లో రజత పతకం

యైటింక్లయిన్ కాలనీ, మార్చి 9 : కర్ణాటకలోలోని ఉడిపి మహాత్మాగాంధీ స్టేడియంలో ఈనెల 9న నిర్వహించిన రెండో సౌత్ ఇండియా మాస్టర్స్ అథ్లెటిక్స్ ఒపెన్ చాంఫియన్‌షిప్ పోటీల్లో ఓసీపీ-1లో పని చేస్తున్న కాంటేవాడ బుగ్గాజీ 5 వేల మీటర్ల రేస్‌వాక్‌లో రజత పతకం సాధించారు. ఈ సందర్భంగా ఆయనను క్రీడాభిమానులు అభినందించారు.

నేడు మెగా జాబ్ మేళా

మంథని, మార్చి 9: రాష్ట్ర, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు సూచనల మేరకు తెలంగాణ స్టేట్ సొసైటీ ఫర్ ట్రైనింగ్ అండ్ ఎంప్లాయ్‌మెంట్ ప్రమోషన్ ఆధ్వర్యంలో మంథనిలో నృసింహాగార్డెన్స్ మెగా జాబ్ మేళా నిర్వహించేందుకు అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ఆదివారం ఉదయం 10 గంటల నుంచి మెగా జాబ్ మేళా ప్రారంభమవుతుందని అధికారులు తెలిపారు.

పరుగు పందెం పోటీలు

రామగిరి, మార్చి 9: సెంటినరీకాలనీలోని రాణిరుద్రమదేవి స్టేడియంలో నెహ్రూ యువ కేంద్రం జాతీయ యువజన వలంటీర్ కన్నూరి అనిల్ ఆధ్వర్యంలో మహిళలకు నారీ శక్తి ఫిట్‌నెస్ రన్ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం 100 మీటర్ల పరుగుపందెం పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. వలంటీర్లు, మహిళలు పాల్గొన్నారు.

ఆర్టీసీ డిపోలో సంబురాలు

ఫర్టిలైజర్‌సిటీ, మార్చి 9: రాష్ట్ర ప్రభుత్వం రోడ్డు రవాణా సంస్థ ఉద్యోగులకు 2017కు సంబంధించిన 21శాతం పీఆర్సీని ప్రకటించడాన్ని హర్షం వ్యక్తం చేస్తు శనివారం రాత్రి గోదావరిఖని ఆర్టీసీ డిపోలో ఉద్యోగులు స్వీట్లు పంపిణీతో సంబురాలు చేసుకున్నారు. ఆర్టీసీ ఎండీ సజ్జనార్‌కు కృతజ్ఞతలు తెలిపారు. డీఎం నాగభూషణం, అసిస్టెంట్ మేనేజర్ గీతాకృష్ణ, ఇంజనీర్ సంధ్యారాణి, ఎంప్లాయీస్ వెల్ఫేర్ బోర్డు సభ్యులు టీకే స్వామి, ఇందిరాదేవి, ఉద్యోగులు ఉన్నారు.

ప్రభుత్వ సలహాదారు వేణుగోపాల్‌రావుకు సన్మానం

జ్యోతినగర్, మార్చి 9: రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు హర్కార వేణుగోపాల్‌రావును రామగుండంలోని ఎంఎన్ గార్డెన్‌లో ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్, కాంగ్రెస్ నాయకులు శనివారం సన్మానించారు. ప్రభుత్వ సలహాదారుడిగా బాధ్యతలు చేపట్టి మొదటిసారిగా రామగుండం వచ్చిన వేణుగోపాల్ రావుకు రామగుండం బీ పవర్‌హౌజ్ వద్ద ఎమ్మెల్యే, కాంగ్రెస్ శ్రేణులు ఘన స్వాగతం పలికి బైక్‌ర్యాలీ చేపట్టారు. అనంతరం జరిగిన సన్మాన కార్యక్రమంలో ఎమ్మెల్యే గజమాల వేసి శాలువతో సన్మానించారు. ఇక్కడ రామగుండం మేయర్ డాక్టర్ అనిల్‌కుమార్, కార్పొరేటర్ మహంకాళి స్వామి, కాంగ్రెస్ మున్సిపల్ అధ్యక్షుడు బొంత ల రాజేశ్, రామగుండం పట్టణ అధ్యక్షు డు ఈదునూరి హరిప్రసాద్, నాయకులు పెద్దెల్లి ప్రకాశ్, పాతిపల్లి ఎల్లయ్య, వాజీద్‌ఖాన్, శ్రీనివాస్ ఉన్నారు.

ఆయన కళ్లు సజీవం

కోల్‌సిటీ, మార్చి 9: గోదావరిఖని కళ్యాణ్‌నగర్‌కు చెందిన వ్యాపారి కొత్వాల కిషన్ అనారోగ్యంతో మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న కన్నాల మాజీ ఎంపీటీసీ దేవి స్రవంతి, స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు దేవి లక్ష్మీనర్సయ్య, అతహరుద్దీన్, పృథ్వీరాజ్ మృతుడి కుటుంబ సభ్యులకు నేత్రదానం పై అవగాహన కల్పించారు. సమాజ హితం కోసం నేత్రాలను దానం చేయడానికి ముందుకు వచ్చారు. హైదరాబాద్ ఎల్‌వీ ప్రసాద్ ఐ బ్యాంకు టెక్నీషియన్ లక్ష్మణ్ ద్వారా నేత్రాలను సేకరించి హైదరాబాద్‌కు తరలించారు.

25మంది ఎస్ఐల బదిలీలు

ఫర్టిలైజర్‌సిటీ, మార్చి 9: రామగుండం పోలీసు కమిషనరేట్‌లో 25మంది ఎస్ఐలను బదిలీ చేస్తూ మల్టీ జోన్ 1 ఐజీ వనివారం ఉత్తర్వులు జారీ చేశారు. మంచిర్యాల టౌన్ ఎస్ఐ 1 కే జగదీశ్ తాండూర్ ఠాణా ఎస్‌హెచ్‌వోగా , వీఆర్ రామగుండం ఎస్ఐ టీ జితేందర్ సింగ్ సీసీసీ నస్పూర్ ఎస్ఐ-2గా బదిలీ అయ్యారు. సీసీఎస్ పెద్దపల్లి ఎస్ఐ-1 ఎన్ స్వరూప్‌రాజ్ దండేప